# రావి ఆకుపై ఆశాభోంస్లే చిత్రం

**సిర్గాపూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** దివికేగిన ప్రముఖ గాయనీ ఆశా భోంస్లే చిత్రాన్ని లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్ రావి ఆకుపై గీసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఆశా భోంస్లే తన పాటలతో ప్రపంచ జనాన్ని మంత్ర ముగ్దుల్ని చేసి కానరాని లోకాలకు చేరిపోవడంతో అశాభోంస్లే పై ఉన్న మమకారంతో శివకుమార్ రావి ఆకులపై చిత్రాన్ని గీసి ఆహా అనిపించుకున్నారు.



రావి ఆకుపై దివికేగిన ప్రముఖ గాయని ఆశాభోంస్లే చిత్రం గీసిన లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## ఘనపురరం ఆయకట్టుకు 0,3 టీఎంసీల సింగూరు జలాలు

**పుల్‌కల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఘనపురరం ఆయకట్టు పరిరక్షణకు ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం రాత్రికి సింగూరు జలాలను విడుదల చేశారు. ఘనపురం ఆయకట్టు కింద రైతులు ఖరీఫ్ సీజన్‌లో వరి పంటను ప్రధానంగా సాగు చేసుకుంటూ ఉంటారు. ఎండలు మండిపోతుండటం, మరో వైఉ పంట కోతకు వచ్చే సమయంలో ఆనకట్టలో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటి పోవడంతో రైతులు మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో కమిషన్ రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ దృష్టికి తీసుకుపోగా నీటి విడుదలకు ఒకే చెప్పడంతో సింగూరు జలాలలను 0.3 టీఎంసీల నిటిని ఘనపురం ఆయకట్టకు విడుదల చేయడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 0.3 టీఎంసీల జలాల విడుదల పూర్తి కాగానే క్రస్ట్ గేట్‌లను మూసేస్తామని ప్రాజెక్టు డీఈఈ నాగరాజు



సింగూరు ప్రాజెక్టు



సికెఆర్ పి-1: తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద జామ్ అయిన వాహనాల దృశ్యం

### తాడ్దాన్‌పల్లి టోల్ ఫ్లాజా వద్ద ట్రాఫిక్ జామ్

# వాహనదారులకు తప్పని తిప్పలు

**చౌటకూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాడ్దాన్‌పల్లి గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారిపై గల టోల్ ఫ్లాజా వద్ద ఆదివారం భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెళ్లిళ్ల సీజన్, వీకెండ్ కావడంతో ఆదివారం అటుగా పెద్ద సంఖ్యలో వాహనాలు రాగా టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన 4 లైన్లు తెరువక పోవడంతో వాహన చోదకులు అరగంట పాటు మండుటెండల్లో రహదారిపై వాహనాల్లో కూర్చుని అవస్థలు పడక తప్పలేదు. అరగంట పాటు ఎండలో వాహనాలు ఆన్ చేసి ఉంచాల్సి రావడంతో డీజిల్, పెట్రోల్ వృధాగా వినియోగించాల్సిన దుస్థితి నెలకొంది. టోల్ ప్లాజా వద్ద అదనంగా ఏర్పాటు చేసిన లైన్‌లను తెరవకపోవడం ఏమిటని వాహన చోదకులు ప్లాజా నిర్వాహకుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వాహన చోదకులకు ఇక ముందు ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు టోల్ ప్లాజా నిర్వాహకులకు సూచిస్తున్నారు.



బాధితులను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# సంగారెడ్డి లో సిలిండర్ పేలుడు

## .. నలుగురికి తీవ్ర గాయాలు

**సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 12: ప్రభాతవార్త** :సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ ప్రమాదంలో సంగమేశ్, మల్లమ్మ, బిందు, చిన్న లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన చోటుచేసుకున్న వెంటనే స్థానికులు అప్రమత్తమై గాయపడిన వారిని అత్యవసరంగా సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షి ంచారు. పేలుడు కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే , వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గాయాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాధితులను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

# పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**పటాన్ చెరు: ఏప్రిల్ 12, ప్రభాత వార్త :** వ్యవసాయం విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దామోదర్ రాజనర్సింహ, కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి వివేక్ వెంకటస్వామి లు పాల్గొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన పటాన్ చెరు వ్యవసాయ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఏపూరి శివానందం పాలకవర్గాన్ని దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలు సన్మానించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఎంపీగా గెలిచి పటాన్ చెరు నియోజకవర్గానికి అనేక పరిశ్రమలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉండి పటాన్ చెరు నియోజకవర్గానికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారని అన్నారు. నాటి అభివృద్ధి నేటికీ కనిపిస్తుందని చెప్పారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని పటాన్ చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. అందులో భాగంగా పటాన్ చెరు వ్యవసాయ కమిటీ ఏర్పాటయిందని, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని చైర్మన్ శివానంద, పాలకవర్గానికి సూచించారు. కాంగ్రెస్ లోకి వచ్చారు.. వెళ్లిపోయారు...వారితో పటాన్ చెరు నియోజకవర్గానికి ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు కాటా శ్రీనివాస్ గౌడ్ తోనే ఉన్నారని అన్నారు. కేవలం 7 వేల ఓట్ల మెజార్టీతో కాటా శ్రీనివాస్ ఓడిపోయాతన్నారు. మరో అవకాశం వచ్చిందని కార్యకర్తలు నాయకులు సమిష్టి కృషితో పనిచేయాలన్నారు. కాటా శ్రీనివాస్ గౌడ్ కు మీరే బలం, మీరే ధైర్యం.. వచ్చే ఎన్నికల్లో కాటా శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యేగా కచ్చితంగా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రూ 300 కోట్లు నిధులు మంజూరు చేసాం : మంత్రి వివేక్ వెంకటస్వామి**

పటాన్ చెరు నియోజకవర్గానికి రహదారుల అభివృద్ధి కోసం రూపాయలు 300 కోట్లు మంజూరు చేసినట్లు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. పనులు మొదలు పెట్టాలని సూచించారు. కాటా శ్రీనివాస్ గౌడ్ నీల మధు ముదిరాజులు స్వల్ప మెజార్టీలతో ఓడిపోయారని వచ్చే ఎన్నికల్లో వారిని గెలిపించుకొని పటాన్చెరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఏం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిబి॥ది చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారు, ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ గారు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు గారు, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కమిటీకి చైర్మన్ గా శివానందం, వైస్ చైర్మన్ గా రాజశేఖర్ లు బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా బిక్షపతి, మైపాల్, నాగరాజు, నర్సింలు, బాలరాజ్, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్ కుమార్ గౌడ్, ఇమ్రాన్, సునీత, హమీద్, సామయ్య, మల్లయ్య, గోపాల్ రెడ్డి ఉన్నారు.

# గ్రామానికి కిడ్నీ, గుండెలాంటివి చెరువులు - కుంటలు

- -ప్రభుత్వం శిఖాల భూ సర్వే చేయడం అభినందనీయం
- -శిఖం భూముల రక్షణ కులవృత్తిదారులదే
- -సహజ నీటివనరుల కబ్జాదారులను ఆరికట్టడమే సర్వే లక్ష్యం
- -వాల్టా బేఖాతరు, అనుమతులేమి ఆక్రమ మట్టి రావాణ నివారణ

**కౌడిపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** గ్రామాలలో ఆయకట్టు వ్యవసాయ పొలాల శస్యరక్షణకు, రైతులకు భరోసా కల్పించి, గ్రామానికి కిడ్నీ, గుండెలాంటివి చెరువులు, కుంటలు . మన పూర్వీకులైన కాకతీయ వంశస్థులు గ్రామాల్లో వర్షాకాలం నందు సంభవించే వరదలను అరికట్టి, అదే నీటిని నిల్వతో ఆయకట్టు ప్రాంతానికి పంపి వ్యవసాయ యోగంలో మార్చుడంతోపాటు పాడి, పశు, పక్షాదులకు, మానవులకు త్రాగునీటి సౌకర్యార్థం చెరువులు, కుంటలు నిర్మించి గ్రామాలకు విరాళాలుగా అందించి, రైతులకు పెద్ద పీఠవేశారు. అలాంటి చెరువులు, కుంటల శిఖం భూమి కబ్జాకోరల్లో చిక్కిపోయిన, ఆయకట్టు రైతులు నేడు కూలీలుగా మారిన విషయం అందరికి తెలిసిందే. కాగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో గల చెరువులు, కుంటలు సంపూర్ణ భూ సర్వే కార్యక్రమం చేపట్టడం అభినందనీయం. ప్రభుత్వ అధికారులు సర్వేకు మీ మీ గ్రామాలకు వస్తే వారికి సహకరించి, మీ ప్రాంత శిఖ భూమిని సంరక్షించుకున్నవారైతారు. కాని కొంత మంది కబ్జాదారులు యధేచ్ఛగా చెరువులు, కుంటల శిఖం భూమిని తమ కబ్జాలోకి తీసుకోవడంతో నీటి నిల్వ సామర్థం తగ్గిపోయి భూగర్భజల సామర్థ్యం పూర్తిగా తగ్గి పాతాళంకు పడిపోయి,



గత ప్రభుత్వ హయంలో అవినీతిపరులు సలాబత్‌పూర్ పెద్ద చెరువులో ఇష్టానుసారంగా నల్లమట్టిని ఆక్రమ రావాణ చేస్తున్న ఫైల్ చిత్రం



సలాబత్‌పూర్ పెద్దచెరువులో ఆక్రమంగా జేసిబితో త్వవకాలు జరుపగా ప్రమాదకరంగా ఏర్పడిన పెద్దపెద్ద గుంతలు

పంటలు సకాలంలో పండక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. వాస్తవానికి గ్రామాలల్లో నెలకొన్న చెరువులు, కుంటలు ఆ గ్రామా కులవృత్తుదార్లుకు దేవుడిచ్చిన వరం. సహజ సంపదగా చెప్పుకొనే జలవనరులైన చెరువులు,కుంటలు కాలువలలో నీటి నీల్వి లేక పోవడంతో పశుగ్రాసం తగ్గి నేడు పశువుల సంఖ్య తగ్గిపోయింది. అలాగే నిండు కుండలా ఉండే చెరువులల్లో విదేశీ, స్వదేశీ పక్షులు కిలకిలరావాలతో ఎందో ఆనందంగా ఉండేది. కాని స్వార్థ రాజకీయ నాయకులు, బడా బాబులు ఏకంగా శిఖం భూముల కబ్జా కారణంగా ప్రభుత్వ రికార్డుల ప్రకారం చెరువులు, కుంటల శిఖం భూమి దాదాపు 20 నుండి 60 ఎకరాల భూమి ఆన్యక్రాంతమైపోతుంది. అంతే కాదు ధన దాహం కల్గిన కొంత మంది దళారులు వాల్టా చట్టంకు తూట్లు పొడిచి చెరువుల నల్ల మట్టిని ఆక్రమంగా మహానగరంలో ఇటుకల తయారీకి గ్రామపెద్దలు అమ్మివేయగా, దళారులు నామ మాత్రంగా ప్రభుత్వం ద్వారా అనుమతి పొందినదానికన్న అధిక లోతుగా, ఇష్టానుసారంగా జేసిబి సహాయంతో తవ్వి ప్రమాదకరమైన గుంతలుగా ఏర్పడే విధంగా పనులు చేసుకొని వదిలేస్తున్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు పట్టుకొమ్ములాంటి చెరువులు, కుంటలు కబ్జాదారుల నుండి విముక్తి చేయడం కొసం హైడ్రాలను ఏర్పాటు చేసి శిఖం భూమితో పాటు వాటి విస్తీర్ణతను సైతం కాపాడుటకు నిర్వహించే భూ సర్వేలను గ్రామస్థులు స్వాగతించి, పరిరక్షించుకోవడం మన గురుతర బాధ్యత. నేడు కౌడిపల్లి మండల వ్యాప్తంగా 36 చెరువులను ప్రభుత్వం సర్వే చేయడానికి నడుము బిగించినందున గ్రామస్థులు దగ్గరుండి సర్వేలు చేయించుకొంటే తప్ప కుండా కుల వృత్తుదారుల అర్థికాభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంది. గ్రామ సహజ వనసంపదను కాపాడుకోవడానికి పరోక్షంగా ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసులు, నీటిపారుదల శాఖ అధికారులు సహకరించాల్సి ఉంటుంది.

## మేక్ ఇన్ ఇండియా తరహాలో మేక్ ఇన్ తెలంగాణ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/నంగునూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** :మేక్ ఇన్ ఇండియా తరహాలో మేక్ ఇన్ తెలంగాణ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. నంగునూర్ మండలం నర్మెట గ్రామంలో 26ఎకరాలలో రూ.210 కోట్లతో నిర్మించనున్న బయోగ్యాస్ ప్లాంట్ మొదటి దశ నిర్మాణ పనులకు ఆయన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భువనేశ్వర్ కలిత, ఎంపి ఎస్.కె.ప్రేమచంద్రన్, మాజీ ఎంపిలు రాయపాటి సాంబశివరావు, వి.హన్మంతరావు, జూనో జూల్ బయో ఫ్యూయల్ ఫ్యాక్టరీ సీఈవో నాగ శరత్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశ్రమలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాలకు విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కలగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కాలుష్యం లేని పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం వలన గ్రామాల్లో, రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. భారత దేశం 90 శాతంకుపైగా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుందన్నారు. ఎల్‌పిజి గ్యాస్‌న 65 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే అందరి సహకారం అవసరమన్నారు. ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే సిఎం లక్ష్యమన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ ద్వారా యువతకు ఉపాధి లభించడంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పరిశ్రమలు రావాలంటే నీరు ఎంతో అవసరమని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మన ప్రాంతానికి గోదావరి జలాలు వస్తున్నాయన్నారు. ప్రస్తుతం సిద్దిపేట ప్రాంతంలో 85 వేల ఎకరాలలో వరిసాగు అవుతుందన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా గడ్డికి సైతం డబ్బులు వస్తాయన్నారు. 500 మందికి పరిశ్రమ ద్వారా ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలన్నారు. రాజ్యసభ సభ్యులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భువనేశ్వర్ కలిత, ఎంపి ఎస్.కె.ప్రేమచంద్రన్, మాజీ ఎంపి వి.హన్మంతరావు, ఫ్యాక్టరీ సీఈవో నాగ శరత్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

# పిల్లలకు ఆకర్షణీయంగా చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలి

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** :జిల్లలగడ్డ వద్ద నిర్మాణంలో ఉన్న అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులను రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం పరిశీలించారు. పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై అటవీ శాఖ అధికారులు మంత్రికి వివరాలు అందించారు. ఇప్పటికే అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో మట్టి ట్రాక్, వాటర్ సంప్, గజ్బోల్ వంటి పనులు పూర్త య్యాయని తెలిపారు. పిల్లలు ఆడుకునే చిల్డ్రన్ పార్క్ ఏర్పాటుపై మంత్రి పలు సూచనలు చేశారు. పిల్లలను ఆకర్షించే విధంగా భిన్నమైన క్రీడాసామాగ్రిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతంలో గ్రీన్ లేన్ ఏర్పాటు చేయాలని, సహజసిద్ధంగా ఉండే నేచురల్ వాటర్ ఫాల్స్‌కు అవకాశం ఉన్న ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సూచించారు. నేచురల్‌గా ఉండే విధంగా ట్రెక్కింగ్ మార్గాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పుట్టలొద్ది, గాడిదలొద్ది మధ్య లక్నవరం చెరువు తరహాలో కేబుల్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. స్టేజ్-2లో మరిన్ని సంపులు నిర్మించాలని, ఎత్తైన గుట్టలపై వాచ్ టవర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వరూప, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

**కూరగాయలు, ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం : మంత్రి**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని పోతారం (జె) గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వర్షాధారిత పంటల అభివృద్ధి పథకం (ఆర్‌ఏడి) కింద రైతులకు కూరగాయల పెట్టెలను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూరగాయల పంటలు సాగు చేస్తే రైతులకు అధిక లాభాలు లభిస్తాయని, వరి వంటి సంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు, ఆయిల్ ఫామ్, పట్టు పరిశ్రమ, తేనెటీగల పెంపకం వంటి వ్యవసాయ ఆధారిత పంటలు రైతులకు మెరుగైన ఆదాయం అందిస్తాయని, కూరగాయల సాగు చేయలేని రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల నంగునూరు మండలం నర్మెటలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారని, త్వరలో అక్కన్నపేటలో ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో కనీసం 50 నుంచి 100 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా సర్పంచులు రైతులను ప్రోత్సహించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటగా వరి సహా ఇతర పంటలను కూడా సాగు చేయవచ్చని వివరించారు. రెండు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులు ఒక ఎకరంలో కూరగాయలు, మిగిలిన భూమిలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. ఇప్పటికే కూరగాయల సాగు చేస్తున్న రైతులను మంత్రి అభినందించారు. హుస్నాబాద్‌లో వెజిటేబుల్ కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన జరుగుతోందని, కూరగాయలను హైదరాబాద్ మార్కెట్‌కు ఎగుమతి చేసే విధంగా రైతులు సాగు పెంచాలని మంత్రి సూచించారు. వరి ధాన్యం సాగు చేసే రైతులు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని మంత్రి పేర్కొన్నారు.




మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**అంగన్‌వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ...**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంగన్‌వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల సహకార సహాయ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలను కూడా మంత్రి అందజేశారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలోని ట్రాన్స్‌జెండర్లకు ఈఆర్ ఎస్ పథకం కింద ఉపాధి అవకాశాలను మెరుగుపరచేందుకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 8వ పోషణ పఖ్వాడా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. పోషకాహారంపై అవగాహన పెంచే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

**-పేరుకే మండల కేంద్రం సమస్యలకు నిలయం**

**-నూతన పాలకవర్గమైన 'పేట' సమస్యలు తీర్చేనా**

## రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

# పట్టించుకునే నాధులేరి?

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల కేంద్రలో మెదక్- చేగుంట ప్రధాన రహదారి ఆనుకొని ఇరు వైపులా మురుగు కాలువలు లేకపోవడంతో ఇటు పట్టణ వాసులు, అటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో చిన్న శంకరంపేట పట్టణంలో రోడ్డును విస్తరించి విభాగినిని ఏర్పాటు చేశారు. కాని, మురుగు కాలువలను నిర్మించలేదు. ఫలితంగా మురుగునీరు రోడ్డుపై పారుతుండటంతో రోడ్డు సైతం దెబ్బతింటుంది. మురుగునీరు ఇళ్ల ముందు ఆగడంతో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాదచారులు నడుచుకుంటూ వెళ్తుంటే భారీ వాహనాలు మురుగు నీటిపై నుండి వెళ్లడంతో ఆ నీరు మీద పడుతుందని వాపోతున్నారు. అలాగే పట్టణంలో ఆదర్శ, ప్రభుత్వ కళాశాలలకు విద్యార్థులు సైతం నడుచుకుంటూ వెళ్తుంటే దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగునీరు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, మద్యం షాపు, టిఫిన్ సెంటర్ల ముందు నుంచి వరదలా పారుతుంది. పట్టణంలో ప్రతి బుధవారం వారంతపు సంత జరుగుతుంది. రుద్రారం, చందంపేట, కామారం తండా, దర్పల్లి, సూరారం, బాగీర్తిపల్లి, అలాగే గాంధీ నగర్ కాలనీల నుండి ప్రజలు వస్తుంటారు. మురుగు నీటిలోంచి నడవలేక అష్టకష్టాలు పడుతున్నారు. మురుగునీరు రావడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. మురుగు నీరు దుకాణాల ముందు నిలవడంతో వ్యాపారం చేసేందుకు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు వెంట నిత్యం ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళుతుంటారు. అయినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం వరకు ప్రత్యేకాధికారుల పాలన నడిచింది. ఎన్నికలు జరిగి నూతనపాలకవర్గం కొలువు తీరింది. వారైనా పట్టించుకోవాలని, లేదా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. చిన్నశంకరంపేట పట్టణంలో పరిశ్రమలు విస్తరించడంతో నిత్యం 24 గంటల పాటు రోడ్డు రద్దీగానే ఉంటుంది. కార్మికులు సైతం పట్టణంలో అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారు. ప్రజలు పెరిగినప్పుడు ప్రజలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. కాని, ఇక్కడ అలాంటి పరిస్థితులు లేవు. మురుగు నీరు పారడంతో చిన్నశంకరంపేట పట్టణం నుండి సూరారం వెళ్లే ప్రధాన రహదారి చౌరస్తాలో నెల రోజుల క్రితం భారి గుంత ఏర్పడగా ఆ గుంతలో పరిశ్రమలోని వ్యర్థ మట్టిని పోసి మమా అనిపించారు. ఎండాకాలంలోనే ఇలా ఉంటే వర్షాకాలంలో అసలు నడవడానికి కూడ రాదేమో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**-నిధుల మంజూరుకు ప్రతిపాదన పంపాం**

**...... విజయ సారథి ఆర్ అండ్ బి ఏఈ, చిన్నశంకరంపేట**

చిన్నశంకరంపేట ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించడానికి రూ.5 కోట్ల రుపాయల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.



మెదక్ - చేగుంట ప్రధాన రహదారిపై నుండి ప్రవహిస్తున్న మురుగునీరు

**-పంచాయతీ అధికారులు చొరవ తీసుకుంటే సమస్య పరిష్కారం...**

చిన్నశంకరంపేట పట్టణంలో పదుల సంఖ్యలో పరిశ్రమలు వెలిశాయి. పంచాయతీ అధికారులు పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి అంతర్గత మురుగు కాలువల నిర్మాణానికి చొరవ తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. సిఎస్సార్ నిధులను పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ శివారులలోని గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తుంటారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను పంచాయతీ అధికారులు కాని, పాలకవర్గం కాని, పరిశ్రమల యజమాన్యం దృష్టికి తీసుకెళ్తే సమస్యలు ఎంతో కొంత పరిష్కారం అవుతాయని పట్టణవాసులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం నుండి నిధులు రాకపోతే గ్రామ పంచాయతీ అధికారులు కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలే కాకుండా వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలు కోరుతున్నారు.

## ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రైవేటు కళాశాలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చారు. జిల్లాలో మార్చి 2026లో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలో ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 64.39 శాతం, ప్రథమ సంవత్సరంలో 54.97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జిల్లాలో 8,876 మంది విద్యార్థులు హాజరు కాగా 5716 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 9946 మంది విద్యార్థులకు గానూ 5467 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులు వివరాలు ఇలా ఉన్నాయి. కోహెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థి ప్రదీప్‌కుమార్ సీఈసీలో 490/500, దుబ్బాక జూనియర్ కళాశాలకు చెందిన సుకేశ్వర్ ఈటి విభాగంలో 495/500, సిద్దిపేట జూనియర్ కళాశాలకు చెందిన అర్చన ఎంఎల్‌టి విభాగంలో 484/500, గజ్వేల్ జూనియర్ కళాశాలకు చెందిన చరణ్ ఎంపిపిలో 459/470, దౌల్తాబాద్ జూనియర్ కళాశాల విద్యార్థి అనుశ్రీ ఎంపిసిలో 449/470 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబర్చారు. ద్వితీయ సంవత్సరంలో హారిక ఎంపిసిలో 994/1000. ప్రశాంతి ఎంపిసిలో 983/1000, బాలలక్ష్మి బిపిసి 977/1000. మనీషా సీఈసీలో 955/1000 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో తునికి బిసి గురుకులం ప్రభంజనం మోగించింది

**కౌడిపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర 2025-26 విద్యా సంవత్సరాని సంబంధించిన ఇంటర్మీ డియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలల్లో మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి ఎంఎజెపిటిబిసిడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల ప్రభంజనం మోగించింది. ఈ యేడాది ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం96.33%గా నమోదయిందని కళాశాల ప్రిన్సిపాల్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరంకు గాను 72 మంది విద్యార్థులు పరీక్షలు రాయ గా 70 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 97.22% నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో 37మంది విద్యార్థులు పరీక్ష లు రాయగా 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 94.59% నమోదు చేశారని ఆయన తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ చింతకాయల నవీన్‌కుమార్ 443/470 , బైపిసి గాయకవాడ్ లాలయ్య 420/440 సిఈసి మంగలి కార్తీక్ 486/500 కాగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంకు గాను ఎంపిసి నందలా చరణ్ కుమార్ 967 /1000, జాల ఆగ్రాజ్ 951/1000, బైపిసి యేస్నెపల్లి గణేష్ 929/1000, సింగం మధు 912/1000, సిఈసి రామవత్ శేఖర్ 907/1000 వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇంటర్లో ప్రభంజనాన్ని సృష్టించి కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చినందుకు గాను విద్యార్థులను ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

## మెరిసిన బస్వాపూర్ ఆదర్శ్ పాఠశాల విద్యార్థులు

**పుల్‌కల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బస్వాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాణించారు. ఆదివారం వెలువడిన ఇంట ర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన మానస 951 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. జిల్లాలోని 10 తెలంగాణ ఆదర్శపాఠశాలల్లోని జూనియర్ కళాశాల కంటే అత్యధికంగా బస్వాపూర్ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ప్రథమ, ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో 92 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. రెండవ సంవత్సరరంలో 66 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 61 మంది ఉత్తీర్ణులు కావడంతో 92శాతంగా నమోదయింది. మొదటి సంవత్సరంలో 102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 83 మంది ఉత్తీర్ణులు అయి 81 శాతంగా ఫలితాలు నమోదయింది. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎం అఖిల సిఇసి 907 మార్కులు, ఆర్ శ్రీనిధి 898 సాధించగా మొదటి సంవత్స రంలో జె ఆరుణ సిఇసిలో 432, ఆహ్మదీ ఫాతిమా ఎంపీసీలో 421 మార్కులు, ఎన్ మంగ బైపీసీలో 414 మార్కులు సాధించారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్ చక్రవర్తి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్తులు ఉత్తమ ఫలితాలు అందుకునేలా సహకరించిన ఉపాధ్యాయులకు, అందుకు సహకరించిన పోషకులకు ప్రిన్సిపాల్ అభినందించారు.

**-సింగూరు గురుకులంలో...**

సింగూరు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం సీఈసీలో డి జీవరాన్ 466 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, ఎం అవినాష్ 465 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎంఈసీలో అరుణ్‌కుమార్ 441 మార్కులతో ప్రథమ స్థానంలో, వి జైపాల్ 429 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో సిఇసిలో డి మనోహరర్ 900 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో బి అరవింద్ 861 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎంఈసీలో బి కిరణ్‌కుమార్ 814 మార్కులు, టి విఠల్ 811 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాలను దక్కించుకున్నారు. రెండవ సంవత్సరం ఒకేషనల్ ఫలితాల్లో రాకేశ్ 886 బి శివకుమరర్ 874 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. కళాశాలలో మొదటి ఏడాదిలో 69 శాతం, రెండవ సంవత్సరంలో 87 శాతం ఉత్తీర్ణత శాతం ఫలితాలు సాధించారు.

## హత్నూర గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

**హత్నూర, ఏప్రిల్ 12 ,ప్రభాతవార్త** ఇంటర్ ఫలితాల్లో హత్నూరలోని సాంఘిక సంక్షేమ గురుకుల అంబేద్కర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ శ్రీకాంత్ వైస్ ప్రిన్సిపాల్ కవితలు ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 89శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని అన్నారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ లో ఉత్తేజ్ 990, లోకేష్ 986, శివరాం 985 మార్కులు, బైపీసీలో కృష్ణ మనోహర్ 988, నిఖిల్ 985, ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో సాత్విక్ 461, దిల్షంత్ 459 మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో గురుకుల కళాశాలలో హత్నూర కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించిందని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకేషనల్ కళాశాల విద్యార్థుల ప్రతభ

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** సంగారెడ్డి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకేషనల్ కళా శాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని కళాశాల చైర్మన్ భార్గవి ధారాసింగ్ ఆదివారం తెలిపారు. మొదటి సంవత్సరంలో నాగలక్షి ్మ(ఎంపిహెచ్‌డబ్ల్యూ) 494 మార్కులు, అక్షి త ( ఎంఎల్‌టి )478, పద్మిని(పిటి) 400మార్కులు సాధించి మొదటి ర్యాంకు సాధించారని, రెండవ ద్వితీయ సంవ త్సరంలో రిషిక (ఎంపిహెచ్‌డబ్ల్యు) 959 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిందని, ప్రవళిక(ఎంఎల్‌టి)978, శివాని (పిటీ)922 మార్కులు సాధించి ప్రతిభ చాటారని అన్నారు. ఈ సందర్భంగా తమ ప్రతిభ చాటిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల యాజమాన్యం సన్మానించింది.

## కెజిబివి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత

**చిలిపిచెడ్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోని బెస్ట్ విద్యాలయంగా పేరుపొందిం దని పాఠశాల ప్రత్యేకాధికారి అంజలి అన్నారు. మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం చిట్కుల్ కస్తూర్బా గాంధీ విద్యాల యంలో 34మంది విద్యార్థులు ఉండగా ఆదివారం వెలు వడిన ఇంటర్ ఫలితాల్లో 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 419/440 మార్కులు సాధించి మొదటి స్థానంలో టీ జ్యోతి బైపిసి, రెండవ స్థానంలో స్వప్న బైపిసి409/440 మార్కులు సాధించి మూడవ స్థానంలో శ్వేత 405/440 నిలిచారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మంచి ఫలితాలను సాధించినట్లు వారు తెలిపారు.

## సత్తా చాటిన ములుగు విద్యార్థులు

**ములుగు, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):** మండలకేంద్రమైన ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 900లకు పైగా అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఎంపిసి గ్రూప్‌లో ఎన్.అంకిత 904, బిపిసిలో పి.శృతి 941, కె.నందిని 917, సిఈసిలో ఈ.వైష్ణవి 901 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 44 మంది ఉత్తీర్ణత సాధించగా మొదటి సంవత్సరంలో 90 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది ఉత్తీర్ణత సాధించారు.

# దైవారాధనలో మనశ్శాంతి లభిస్తుంది



దత్తాత్రేయ సన్నిధిలో ఎమ్మెల్యే కుటుంబీకులు

**సదాశివపేట,ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):**

మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం మాధవానంద సరస్వతి స్వామి వారి కరకమలములచే కొనసాగించారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ఆవాహిత దేవత పూజ సంస్కారం శ్రావణ నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తమున శ్రీ దత్తాత్రేయ స్వామి వారి యంత్రస్థాపన విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని అశేష భక్తజన సందోహం మధ్య శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు జరిపించారు. అనంతరం మాడుగుల సర్వోత్తమ శర్మ సారథ్యంలోని మోహన్ రావు,శంకర్ రావు, నారాయ, సంగమేశ్వర మందిరం భజన మండలి మరియు మహిళా భక్తుల సమక్షంలో స్వామివారికి మంగళహారతులు తీర్థ ప్రసాదములు గావించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, చింత సాయినాథ్ కుటుంబం పాల్గొని దత్తాత్రేయ స్వామి వారి ఆశీర్వాదం పొందారు. ఆ స్వామి వారి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల కష్టాలు తొలగిపోవాలని ఆ స్వామి వారిని వేడుకున్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆలయ నిర్వాహకులకు భరోసా ఇచ్చారు. సాయంత్రం 6 గంటల నుండి కొబ్బరి నూనెతో దీపోత్సవ కార్యక్రమం మరియు దత్తాత్రేయ స్వామి వారి పల్లకి సేవ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇంకా స్వామి వారిని దర్శించుకున్న వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, విద్యాసాగర్ రెడ్డి తో పాటు పట్టణ ఆయా పార్టీల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి పై భక్తిని చాటిన పులిమామిడి రాజు

**సదాశివపేట,ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):**

దైవ కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి రాజు అన్నారు. సదాశివ పట్టణంలోని శ్రీ సంగమేశ్వర మందిరంలో జరుగుతున్న దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాజు మాట్లాడుతూ




ఆలయ అభివృద్ధికి 50 వేల రూపాయలు అందజేస్తున్న పులిమామిడి రాజు

భగవంతుడిని మనస్ఫూర్తిగా ఆరాధించిన వారికి, వారి కుటుంబాలను ఆ స్వామి వారు ఎల్లప్పుడూ అండగా ఉంటాడని అన్నాడు. దైవ కార్యక్రమాలలో పాలు పంచుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని కల్పించిన సంగమేశ్వర మందిరం భక్తజన మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని వారు అన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి నా చిరు కానుకగా 50 వేల రూపాయల విరాళాన్ని ఆలయ ప్రధాన అర్చకులు మోహన్ రావు పంతులు, నిర్వాహకులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతని అనుచరులు విష్ణు రాము సోమశేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు

**- నూతన దేవాలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం**
**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్ పూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఆలయాలు మనసుకు శాంతి, ఆత్మకు ఆహ్లాదం కలిగించే ఆధ్యాత్మిక కేంద్రాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని నవ్య రోడ్డులో నిర్మించనున్న శ్రీ అష్టలక్షి ్మ సమేత శ్రీమన్నారాయణ స్వామి ఆలయం నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం వేద పండితుల సమక్షంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కీలకంగా నిలుస్తాయని అన్నారు. భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించే విధంగా దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు గోపాల్, ఉపేందర్ రెడ్డి, బాలరాజు, తల్లారి రాములు, దాసు యాదవ్, తుమ్మల ప్రతాప్ రెడ్డి, యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

అమీన్ పూర్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త : బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గల శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన ఆలయ ద్వితీయ వార్షికోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్**

**నర్సాపూర్ ఎఫ్రిల్ 12, ప్రభాతవార్త :** చౌక ధరల దుకాణం లో రేషన్ బియ్యం పంపిణీలో అక్ర మాలు జరిగితే కఠిన చర్యల్లు తీసుకుంటామని అదనపు జిల్లా కలెక్టర్ నాగేష్ హెచ్చరించారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ చౌకదరల దుకాణాలను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చౌక ధరల దుకాణంలోని రికార్డులను, బియ్యం నిలువలను పరిశీలించి రేషన్ కార్డు దారులతో మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ చేయాలని డీలర్లకు కు సూచించారు, చౌకధరల దుకాణంలో రేషన్ బియ్యం పంపిణీ లో అక్రమాలు జరిగితే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అంతేగాక రేషన్ షాప్ డీలర్లు సమయపాలన తప్పకుండా పాటించాలని తెలిపారు. అలాగే ఎవరైనా రేషన్ బియ్యం కొనడం గాని అమ్మడం గాని చేస్తే అట్టివారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిదంగా 3 నెలల రేషన్ బియ్యం ఈనెల 30 వ తేదీ వరకు ఇచ్చేవిదంగా ఏర్పాటు చేశామని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,



సర్పంచ్‌లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ మహేష్

## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

**-సర్పంచ్‌లతో ఎస్‌ఐ మహేష్**

**సిర్గాపూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి సర్పంచ్ తన వంతుగా సహకరించాల్సిన అవసరం ఉందని ఎస్‌ఐ మహేష్ అన్నారు. ఆదివారం ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లతో ఎస్‌ఐ మహేష్ ప్రత్యేకంగా సమావేశం అయి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై వివరించారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కోసం ఒక కమిటీని నియమించుకోవాలని సర్పంచ్‌లకు ఎస్‌ఐ సూచించారు.



ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మాజీ కార్పొరేటర్ సింధు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శరెడ్డి**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** భారతినగర్ డివిజన్‌లోని మ్యాక్ సొసైటీ కాలనీలో సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో సిటిజన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎంఎసి సొసైటీ కమిటి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శరెడ్డి వైద్య పరీక్షలు చేయించుకుని ప్రతి ఒక్కరు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు రక్తపోటు, ర్యాండమ్ బ్లడ్ షుగర్, 2 డి ఎకో, మామోగ్రామ్, కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బిహెచ్‌ఈఎల్ మాజీ ఈడి ఉదయ్‌కుమార్, ఎంఎసి సొసైటీ కాలనీ అధ్యక్షులు సలీమ్, ప్రధాన కార్యదర్శి నందగోపాల్, డైరెక్టర్లు సుబ్రహ్మణ్యం, దుర్గారెడ్డి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

**-పీఎంజే జువెల్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మాజీ కార్పొరేటర్...**

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్‌లో నిర్వహించిన పీఎంజే జువెల్స్ ఎగ్జిబిషన్‌ను భారతీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శరెడ్డి సందర్శించారు. ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన వివిధ రకాల ఆభరణాలను సింధూ ఆదర్శరెడ్డి ప్రత్యేకంగా పరిశీలించారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వివిధ ఫంక్షన్‌హాల్స్‌లో ఆదివారం జరిగిన పలు వివాహలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పోలీసు కన్వెన్షన్ హాల్, కొండ మల్లయ్య గార్డెన్, వడ్డేపల్లి దయానంద్ గార్డెన్, రంగనాయక ఫంక్షన్‌హాల్, నందల వెంకటలక్ష్మీగార్డెన్, నిమ్రా గార్డెన్, రాంపూర్ శ్రీనివాస్ గార్డెన్, హుస్నాబాద్, సికింద్లాపూర్‌లో జరిగిన వివాహలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలతో పేదలకు లబ్ధి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**

**ములుగు, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):** ఇందిరమ్మ ఇండ్లతో ఎంతో మంది పేదలకు లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కడపల్ల నరసింహారెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని ములుగు, అన్నసాగర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ బొల్లు సురేందర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌గుప్తా, జిల్లా కో-ఆప్షన్ మాజీ సభ్యుడు సలీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శశి, కుతాడి శ్రీనివాస్, వాజిద్, గజ్వేల్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కడపల్ల కృష్ణారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుతారి మహంకాళి, మండల నాయకులు లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయా శాఖల మంత్రులు, ప్రభుత్వం పేదల సంక్షేమానికి నూతన పథకాలకు శ్రీకారం చుట్టిం అమలు పరుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తీగుళ్ల కుమార్, తలారి మల్లేష్, ఆర్‌ఆర్.కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కొల్చారం గురుకుల్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

కొల్చారం, ఏప్రిల్ 12 (ప్రభాత వార్త):ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ సంవత్సరం రెండవ సంవత్సరంలో 98.6 శాతం, ప్రథమ సంవత్సరంలో 98.5 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపీసీ విభాగంలో పి. మోనిక 940 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీ విభాగంలో ఎస్. నందిని 938 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది. అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎం. భాగ్యశ్రీ 440 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో ఎన్. కావ్య శ్రీ 433 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ సత్యకుమారి మరియు అధ్యాపక సిబ్బంది అభినందించి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు.

### పాచిబండ్ల ప్రదర్శనతో

## ముగింపు పలికిన బేతాల స్వామి జాతర ఉత్సవాలు

**అల్లాదుర్గం ,ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

ప్రసిద్ధి చెందిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా చివరి ఘట్టమైన స్వామి వారికి పాచి బండ్ల ప్రదర్శన తో బేతాళ స్వామి జాతర ఉత్సవాలు శనివారం ముగిసాయి. స్వామివారికి పాచిబండ్ల పురస్కరించుకొని వివిధ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తమ జాతరబండ్ల వద్ద డప్పు వాయిద్యాలు, నృత్యాలు ప్రదర్శిస్తూ బేతాళ స్వామి కి గోవిందా గోవిందా అంటూ ఆలయం చుట్టూ భక్తిశ్రద్ధలతో ఐదుసార్లు జాతర ప్రదక్షి ణలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం బేతాళ స్వామివారి ఆలయం నుండి జాతర బండ్లను దుర్గామాత, పోచమ్మ ఆలయాలకు చేరుకొని చుట్టూ ఐదు ప్రదక్షణలు నిర్వహించారు. జాతర చివరి రోజు కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వందలాది మంది తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వారం రోజులపాటు ఎంతో అంగారంగా వైభవంగా జరిగిన జాతర ఉత్సవాలు పాచి బండ్ల ప్రదర్శనతో ముగిసింది.



అల్లాదుర్గం బేతాళ స్వామికి పాచి బండ్లు తిరుగుతున్న దృశ్యం

# సిద్దిపేట అంటేనే రాష్ట్రానికి ఆదర్శం

**-సిద్దిపేట అంటేనే సిఎం రేవంత్‌రెడ్డికి కళ్ల మంట**
**-తెలంగాణలో ఈగల మోత- కేరళలో సిఎం రేవంత్ పల్లకిల మోతా**
**-సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్, బిజెపికి గుణపాఠం చెప్పాలి**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్దిపే అంటేనే రాష్ట్రానికి ఆదర్శమని...దీనిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాం రాం చెప్పి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరిన వానికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సిద్దిపేట అభివృద్ధి...సిద్దిపేట అంటేనే సిఎం రేవంత్‌రెడ్డికి కళ్ళ మంటన్నారు. సిద్దిపేటకు అన్యాయం చేసిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మొండి చెయి చూపిమోసం చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలలో ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. కేరళ ఎన్నికల ప్రచారాని వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని డబ్బా కొంటుకుంటున్నాడని మండిపడ్డారు.

రేవంత్‌రెడ్డి తీరు చూస్తేంటే తెలంగాణలో ఈగల మోతా...కేరళలో పల్లకిలా మోతాలా ఉందన్నారు. హైడ్రా పేరిట సిఎం రేవంత్‌రెడ్డి పేదల ఇండ్లు కూల్చిడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.

పేదల బతుకులు ఆగం చేసేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలకు అర్థమైందన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి తదితరులు మాట్లాడారు కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, వజీర్,మోయిజ్, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరీష్‌రావు

## తుల్జా భవాని మాతకు బోనాలు

**పుల్‌కల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దారెడ్డిపేటలో కొలువున్న తుల్జా భవాని మాత 33వ వార్షిక ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.



తుల్జా భవాని మాతకు బోనాలు ఊరేగిస్తున్న దృశ్యం

గ్రామానికి చెందిన మహిళా భక్తులు తమ ఇండ్ల నుంచి బోనాలను ఎత్తుకుని గ్రామంలోని ప్రధాన కూడలికి చేరుకుని అక్కడి నుంచి భజాబజంత్రీలతో ఆలయం వరకు గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు రాజు పటేల్ భక్తులకు అసౌకర్యం కల్గకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు వ్యాపార వేత్త చిందికేరరి సతీష్‌కుమార్ కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేశారు.

**-నేడు అమ్మవారి కళ్యాణోత్సవం...**

తుల్జా భవాని మాత ఆలయ వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 13న అమ్మవారి కళ్యాణోత్సవం, సత్యనారాయణ వ్రతం, గోందాళం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి బాధ్యులు, ఆలయ

# వైద్యసేవలు ఇక 24 గంటలు!

## అభివృద్ధి పనులకూ కలెక్టర్ డెడ్ లైన్..

## ఈనెల 24లోపు పూర్తిచేయాలని ఆదేశం

**దౌల్తాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జిల్లాలో పురోగతిలో ఉన్న సీసీ రోడ్లు, ప్రహరీ గోడల నిర్మాణాలను ఈనెల 25వ తేదీలోపు నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యాలయాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయ మరమ్మతులు, జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం, గ్రంధాలయ నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్ళ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే మొదలు పెట్టాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని ఆయన స్పష్టం చేశారు.

**వైద్య సేవలు మెరుగుపడాలి**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, రోగులతో మాట్లాడి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న 12 గంటల వైద్య సేవలను 24 గంటలకు పెంచేందుకు



ప్రభుత్వ ఆసుపత్రిలో మందులను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో రోగుల కోసం ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు.

**విద్యార్థులకు పాఠాలు చెప్పిన కలెక్టర్**

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరుగుతున్న సమయంలో కలెక్టర్ స్వయంగా ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ముఖ్యంగా ఆంగ్ల సబ్జెక్టులో మెళుకువలు నేర్పిస్తూ, 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని వారిని ప్రోత్సహించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ గాయత్రి, ఎంపీడీఓ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**కొడంగల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక



హస్నాబాద్‌లో పాఠశాలను పరిశీలిస్తున్న దిపక్ తివారి

సదుపాయాల కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంభందిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం కొడంగల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి పాఠశాల ఎలా ఉంది. ఉమి కొరతలు ఉన్నాయి (గదులు, నీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, భవనం మరమ్మతులు మొదలైనవి) ఉన్నది చూసి, వాటిని మెరుగుపరచడానికి అవసరమైన అంశాలను గుర్తించారు. ముందుగా కొడంగలన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించి, పాఠవాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏవో గుర్తించాలని కడా అభివృద్ధి అధికారికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ అక్కడి పరిస్థితులను పరిశీలించి అవసరమైన మౌలిక సదుపాయాలకు సంభందించి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంభందిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు కడా అభివృద్ధి అధికారి వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**షాద్‌నగర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆదివారం శ్రీ సాయి విహార్ కాలనీ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీశైలం గౌడ్, హరి మోహన్ రెడ్డి, కొండా నాగేష్ తదితరులు ఉన్నారు.



తిరుమలలో మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి

## తెలంగాణ క్రీడా ప్రాంగణానికి మెరుగులు

### వార్త కథనానికి స్పందన

**నందిగామ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** 'లక్షల నిధులు గాలికి' బోర్డులకే పరిమితమైన తెలంగాణ క్రీడా ప్రాంగణం.. శీరికతో శనివారం వార్త దినపత్రిలో ప్రచరితమైన కథనానికి పంచాయతీరాజ్ అధికారులు స్పందించారు.

మొదల్లగూడ పంచాయతీ రాజ్ కార్యదర్శి జానకిరామ్ నేతృత్వంలో ధ్వంసమైన బోర్డును, తుప్పు పట్టిన పైపులను సరిచేసి ట్రాక్టర్ డోజర్ తో పిచ్చి మొక్కలను తొలగించి క్రీడా మైదానాన్ని చదును చేశారు. వార్తా కథనంతో తెలంగాణ క్రీడా ప్రాంగణానికి పూర్వ వైభవం తెచ్చిన వార్త దినపత్రికకు స్థానిక నాయకులు గడ్డం జంగయ్య, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, తిమ్మాపూర్ నర్సింలు, గుణశేఖర్, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడా ప్రాంగణం బోర్డు సరిచేసి, పిచ్చిమొక్కలు తొలగించిన దృశ్యం

## ప్రైవేట్‌కు దీటుగా సర్కారు కళాశాల: ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు

**షాద్‌నగర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాలలో షాద్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. అధ్యాపకుల కృషితోనే విద్యార్థుల ఉత్తమ ఫలితాలను సాధించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణతను చూసి కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర రెడ్డి, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. మొదటి సంవత్సరంలో జి. గీతిక బీపీసీ 440/430, ఎన్. వైష్ణవి బీపీసీ 440/428, సమ్రిన్ బేగం(బీపీసీ)440/415 ఫాతిమా(ఎం.పీ.హెచ్.డబ్ల్యు)500/461, అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో మానస(ఎం.పీ.హెచ్.డబ్ల్యు)1000/981, అయేషా బేగం (బీపీసీ)1000/969, నందిని (బీపీసీ)1000/959, శివాని (బీపీసీ)1000/958, ఎస్. మానస సెరికల్చర్1000/952, శృతి సెరికల్చర్ 1000/948మార్కులను సాధించారు. ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణతను చూసి కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర రెడ్డి, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు.

## పర్ణశాల నిర్మాణానికి భూమి పూజ

**షాద్‌నగర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు సాయిబాబా కాలనీలో ఉన్న శివాలయం ప్రాంగణంలో పర్ణశాల మరియు రెండు గదుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శివాలయ పూజారి రమామహేశ్వర్ అయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్ (ఏఎస్సీజీ), ప్రధాన కార్యదర్శి బొబ్బిలిగామ శ్రీనివాసులు దంపతులు



పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ కోశాధికారి షాప్ శ్రీశైలం, సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, గౌరవ అధ్యక్షుడు ఏ. ఆంజనేయులు గౌడ్, మాజీ అధ్యక్షులు బెన్నూరి చంద్రయ్య, అమర్నాథ్ రెడ్డి, బోర్వెల్ శ్రీరాములు గౌడ్, మాంకాల వెంకటయ్య (బ్యాంక్), టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, మాజీ ప్రధాన కార్యదర్శి, 26వ వార్డు కౌన్సిలర్ ఎస్.పి. శివ, విశ్రాంత ఉపాధ్యాయుడు మందారం నరసింహులు, శివరాజు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి బాలస్వామి, కంటెస్టెడ్ కౌన్సిలర్ రాజాసింగ్ (టిప్పర్ రాజు), రామిరెడ్డి, పవన్ కుమార్ (బోల్ట్) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మంగ శంకర్ మాట్లాడుతూ, దాతల సహకారం మరియు కాలనీ వాసుల సమిష్టి కృషితో పర్ణశాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం కాలనీ పెద్దలు, ప్రముఖుల సమక్షంలో విజయవంతంగా నిర్వహించబడింది.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**షాద్‌నగర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ సేవలు ఎంతో అభినందనీయమని, భవిష్యత్తులో వారి సేవలు మరింత విస్తృతం చేయాలని షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్నగర్ స్టార్స్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ కాలనీ లోగల శ్రీ హనుమాన్ దేవాలయానికి ప్రజల సౌకర్యార్థం దాత మాజీ జెడ్పిటిసి లయన్ మంచిరేవుల సాయికృష్ణ వాటర్ ట్యాంక్ ను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, కౌన్సిలర్లు బిఎస్ సుధీర్, పెంటయ్య, మురళీమోహన్ (అప్పి) తదితరులు హాజరై దేవాలయానికి వాటర్ ట్యాంకును వితరణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో పాలుపంచుకోవాలని, దాన గుణం కలిగి ఉండాలని అన్నారు. దేవాలయానికి వచ్చే భక్తుల అవస్థలు తెలుసుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అందుకు సహకరించిన దాత మాజీ జెడ్పిటిసి లయన్ మంచిరేవుల సాయికృష్ణని ఆయన అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో మరింత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ అధ్యక్షుడు రామచందర్, కార్యదర్శి మంచిరేవుల అశోక్, ఎం మురళి, ప్రదీప్, ఎం రమేష్, జి నారాయణ, జి రమేష్, విష్ణుమూర్తి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప కాలనీలో బాలిక ఆత్మహత్య

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 12, ప్రభాత వార్త:** కుటుంబ సభ్యుల గొడవల కారణంగా మనస్థాపానికి గురైన 16 సంవత్సరాల బాలిక ఇంట్లోని బాత్రూంలో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానికుల కథనం ప్రకారం పోచారం డివిజన్ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో పదవ తరగతి చదువుతున్న బాలిక తల్లితండ్రులు గత ఏడు సంవత్సరాలుగా వేర్వేరుగా నివాసం ఉంటున్నారు. తల్లితండ్రుల మధ్యన నిత్యం గొడవలు జరుగుతున్నాయి. మృతురాలు తల్లి అరుణ వ్యక్తితో డబ్బుల విషయంలో గొడవ జరిగింది. ఇంటా బయట జరుగుతున్నా గొడవ కారణంగా తీవ్ర మనస్థాపానికి గురైన బాలిక ఇంట్లో తల్లి, తమ్ముడు, చెల్లెలు ఇంట్లో భోజనం చేస్తుండగానే బాత్రూంలోకి వెళ్లి చున్నీతో ఉరేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కెవిపిఎస్ మండల కన్వీనర్‌గా మాల జంగయ్య ఎన్నిక

**చేవెళ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్ ) చేవెళ్ల మండల కన్వీనర్ గా మాల జంగయ్యను ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ కేవీపీఎస్ కుల అసమానలపై కులవివక్షకు గురైన బాధితుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల కోసం కెవిపిఎస్ పనిచేస్తుందని అన్నారు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి అయిన గ్రామాలలో ఇప్పటికీ కుల వివక్ష ఉన్నదని దళితులను అంటరాని వారిగా చూస్తున్నారని కొన్ని గ్రామాలలో దళితులను గుళ్ళల్లోకి రానివ్వడం లేదని అన్నారు అనంతరం మండల కెవిపిఎస్ చేవెళ్ల మండల కన్వీనర్ గా మాల జంగయ్యను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో కెవిపిఎస్ మండల కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు కులవివక్షలపై అంటరానితనానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని కెవిపిఎస్ ప్రజా సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బురాన్ కుమార్, సున్నపు సాయి, శ్రీకాంత్, వినయ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలి

**-వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి**

**చేవెళ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత లక్ష్మాలపై దృష్టి సారించి విద్యనభ్యసించాలని వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో శనివారం ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలను వదిలి వెల్లిపోతున్న సీనియర్‌లకు బావోద్వేగంతో వీడ్కోలు పలికారు. ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు డైరెక్టర్ ఇంద్రాసేనారెడ్డితో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాట చేసిన సమావేశంలో వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద సిద్ధాంతాలను అనుసరించా లన్నారు. ప్రతి విద్యార్ది బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఉన్నత విద్యనభ్యసించి తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో పాల్గొన్న వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



అలియాబాద్ కమిటీ నియామకపత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్‌రెడ్డి

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఎన్నిక

**శామీర్‌పేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీలకు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కమిటీలను ఎన్నుకున్నట్లు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అలియాబాద్ మున్సిపాల్టీలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కమిటీ అధ్యక్షునిగా రుద్రబోయిన యాదగిరిముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా కావలి యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఎం.శంకర్‌లు ఎన్నికయ్యారు. దీనిలో తెలంగాణ ఉద్యమ కారులు భీమానాయక్, అచ్చయ్య, రాంచందర్, వల్లపు నాగేశ్, ఎల్.లక్ష్మణ్‌గౌడ్, టి.శ్రీనివాస్‌గౌడ్, టి.జగదీశ్‌గౌడ్, ఎం.మురళిచారి, ఎ.యాదయ్య, నర్సింగ్‌రావు, ఎస్.శంకర్, కె.బాల్‌రెడ్డి, ఎం.కృష్ణ, బి.శేఖర్, అశోక్, లక్ష్మణ్, తదితరులు పాల్గొని కమిటీని ఎన్నుకున్నారు. దీనిలో జిల్లా అధ్యక్షులు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మాజీ ఎంపిపి పల్లె సీతారాములుగౌడ్, హరిశంకర్‌గౌడ్, కె.ప్రభాకర్, శోభారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ..మూడుచింతలపల్లి మున్సిపాల్టీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ అధ్యక్షులుగా మంద స్వామి, ప్రధాన కార్యదర్శిగా కావలి రమేష్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్‌చారి, కలికోట ప్రభాకర్, దేశం సురేశ్‌గౌడ్, కార్యదర్శులుగా ఆది రమేష్, గిరిపల్లి అశోక్, కె.రాజు, బి.ప్రభాకర్‌లను ఎన్నుకోగా దీనిలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకట్‌రెడ్డి, గౌస్, రాములునాయక్, ఎస్.చిరంజీవి, రవిగౌడ్, సుదాకర్, కుంట శ్రీనివాస్, దర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మున్సిపాల్టీ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.



మూడుచింతలపల్లి నియామక పత్రాన్ని అందుకుంటున్న ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు

## లాల్‌గడిమలక్‌పేట్‌లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

**శామీర్‌పేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి వారితో కలిసి గృహప్రవేశం చేయించారు. ఆదివారం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి జరిగి లబ్దిదారులు కైర నర్సింహ్మా-రేణుకలు గృహప్రవేశం ఏర్పాటు చేయగా వారు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు వైస్‌చైర్మన్ కన్‌రెడ్డి మాలతిమాదవరెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేష్, కౌన్సిలర్లు కైర గణేష్, ఎన్.స్వప్న, సామల జశ్వంత్‌రెడ్డి, ముద్దం సుధాకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచు కైర రమేష్, నాయకులు కైర యాదగిరి, చిలుగురి మల్లేశ్, నేమూరి అర్జున్, సత్యనారాయణ, జి.నాగమల్లారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తున్న అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షులు, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు



లబ్ధిదారులను అభినందిస్ను మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్

**కేశవరంలో ..**

కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ ప్రారంభించి లబ్దిదారులతో గృహప్రవేశం చేయించారు. ఆదివారం మూడుచింతలపల్లి మున్సిపాల్టీలోని కేశవరంలో లబ్దిదారులు ఉదుతల జ్యోతి-అశోక్‌లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకుని పూర్తి చేయటంతో ఇందిరమ్మ ఇళ్లను మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, స్థానిక కౌన్సిలర్లు బొమ్మలపల్లి మల్లేశ్‌యాదవ్, కొంపల్లి మాదవిభూమేశ్‌గౌడ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంసిపల్లి మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు ఎండి యూసుఫ్, రామస్వామి, విజయ్‌కుమార్, కాసుల సత్యనారాయణ, కొంపల్లి భూమేశ్‌గౌడ్, ప్రవీణ్, భాస్కర్‌గౌడ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన్మరిని సందర్శించిన అమెరికా విద్యార్థులు

**షాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మన్మరి గ్రామంలో అమెరికా దేశానికి చెందిన మినర్వా యూనివర్సిటీలో చదువుకుంటున్నటున్నా 17 దేశాలకు చెందిన 25 మంది విద్యార్థుల బృందం గ్రామంలోని వాటర్ ప్లాంట్ అంగన్వాడి స్కూల్ మరియు జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ను సందర్శించి వాటర్ ప్లాంట్ వల్ల ఉపయోగాలు ఏ విధంగా గ్రామస్తులకు స్వచ్ఛమైన నీరు అందిస్తున్న విషయాలను కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ ప్రతినిధులు ఆపరేషన్ జెనరల్ మేనేజర్ రమేష్, ఆపరేషన్ అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ రెడ్డి మరియు మారుతి లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం విద్యార్థుల సంఖ్య వివిధ విషయాలపై విద్యార్థుల బృందం అంగన్వాడీ టీచర్ గిరిజ ను హై స్కూల్ గురించి సర్పంచ్ మరియు వార్డు సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాలాపేట బందయ ఉపసర్పంచ్ బేగరి శంకరయ్య వార్డు సభ్యులు దండు నర్సింలు, రంగాపురం వెంకటేష్, జంగిలయ్య మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



మన్మరి గ్రామంలో అమెరికా మినర్వా యూనివర్సిటీ విద్యార్థులు

## తాండాలో నీటి సమస్య పరిష్కారం

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్, 12,(ప్రభాతవార్త):** జిల్లెడ్ చౌదరిగూడ మండలంలోని వాచ్యతాండ గ్రామపంచాయతీలోని హేమ్లా నాయక్ తాండలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి నూతన బోరు వేయించి మంచి నీటి సమస్యను తీర్చారు. గ్రామ సర్పంచ్ రవి నాయక్, ఉప సర్పంచ్ కిషన్ నాయక్ లు గ్రామ ప్రజల సమస్యను ఎమ్మెల్సీకి వివరిం చారు. దీనికి వెంటనే స్పందిం చిన ఎమ్మెల్సీ సొంత నిధులతో బోరు వేయించారు. ఈ సంద ర్భంగా తాండావాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, శేఖర్, జ్యోతి శ్రీనివాస్, శ్రీలత రాములు, కిషన్ నాయక్, గుడిసె బాలరాజ్, ఏదిరా రామకృష్ణ, బాబురావు, హరినాయక్, రమేష్, ఏదిరా నర్సింలు, మాన్యా నాయక్, కుమార్, రమేష్, వినోద్ నాయక్, లతీఫ్, రాంచేందర్, లక్ష్మణ్, లక్ష్మమ్మ, చెందర్ నాయక్, గోపాల్ నాయక్, రెడ్యానాయక్, గోపాల్ నాయక్, మోతిల్ నాయక్, విట్టల్ నాయక్, అజిమ్ తదితరులు పాల్గొన్నారు.



బోరు వేయిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## మృతుని అంత్యక్రియలకు రూ.10 వేలు సాయం

**నందిగామ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** నందిగామ మండలం ఈదులపల్లి గ్రామానికి చెందిన రాళ్ల బండి ప్రభాకర్ గౌడ్ అనారోగ్యం బారిన పడి శనివారం సాయంత్రం మృతి చెందారు. సంఘటనపై చల్లించిన సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల కోసం రూ.10 వేలు అందజేసి ధైర్యం చెప్పారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటిన సర్పంచ్ సేవలను పలువురు కొనియాడారు.

## కమ్మదనం గురుకుల పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత

**షాద్‌నగర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు. ఒక్క విద్యార్థి కూడా మిగలకుండా అందరూ ఉత్తీర్ణత సాధించడంతో ఉపాధ్యా యులు విద్యార్థులను అభినందించారు. విద్యా ర్థులు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయుల నిరంతరం తమ వెంటే ఉండి చదివించడం, ప్రిన్సిపల్ శారద ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచడం ద్వారానే మంచి ఫలితాలు సాధించగలిగామని ఈ సందర్భంగా విద్యార్థులు వెల్లడించారు. తల్లిదం డ్రులకు ఫోన్లు చేసి తమ సంతోషాలను పంచుకున్నారు. క్రమశిక్షణతో చదివి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులు స్థానికుల ప్రశంశలు అందుకుంటున్నారు. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే పక్కనే నరసింహులు తదితర మీడియా ప్రతినిధులు గురుకులానికి వెళ్ళగా అక్కడ విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా గురుకులానికి సంబంధించిన కొన్ని సమస్యలను ప్రిన్సిపల్ శారద బక్కనీ నరసింహులు, మీడియా ప్రతినిధులకు వివరించారు.



విద్యార్థులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**గురుకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా**

కళాశాలలో ఏ సమస్య ఉన్న ముందుకు వచ్చి పరిష్కరిస్తారు.. ఎప్పుడు సమస్యలు ముందుంచినా తక్షణమే స్పందిస్తారు.. మరికొన్ని సమస్యలు మీ ముందు ఉంచుతున్నాం.. పరిష్కరించాలి సార్.. అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్మదనం గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శారద మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుకు మొరపెట్టుకున్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే కమ్మదనం పరిధిలోని గురుకుల కళాశాలను సందర్శించారు. మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, గంధం ఆనంద్, అంజయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**షాద్‌నగర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపాలిటీ 12 వార్డులో మిద్దెగూడెం శ్యామలమ్మ, నాజ్ బేగం, కౌసర్ బేగం ల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్లు దిలీప్, పెంటయ్య, మురళీ మోహన్ (అప్పి), కొప్పునూరి ప్రవీణ్, మహ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, పాషా, గంగమోని సత్తయ్య, మల్లేష్, మహబూబ్ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

**చేవెళ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతి చెందిన చేవెళ్ళకు చెందిన దండు పెంటయ్య కుటుంబ సభ్యులను ఆదివారం చేవెళ్లలోని వారి నివాసంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కలిసి పరామర్శించారు. చేవెళ్లకు చెందిన దండు సత్యనారాయణ, దండు బీమయ్య, దండు మల్లేష్‌లను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, దండు మల్లమ్మను జాగ్రత్తగా చుసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెంట చేవెళ్ల మాజీ ఎంపిపి మల్గారి విజయభాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు కనకమామిడి మల్లారెడ్డి, నత్తి క్రిష్టారెడ్డి, జూకన్నగారి జైపాల్‌రెడ్డి, మంగళి రాజు, క్రిష్టా, ఒగ్గు హరిష్, గుత్తి మల్లేష్ తదితరులు ఉన్నారు.



పరామర్శకు వచ్చిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న మహిళా శక్తి మైవాయిస్ సంఘం అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి తదితరులు

## విజయవంతంగా మీ సమస్యా- మా పరిష్కారం

**శామీర్‌పేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** తుర్కపల్లి గ్రామంలో మీ సమస్యా-మా పరిష్కారం అనే కార్యక్రమాన్ని మహిళా శక్తి మైవాయిస్ సంఘం వారు నిర్వహించారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో మహిళా శక్తి మైవాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ప్రజా సమస్యలను వినతిపత్రాలను, దరఖాస్తులను స్వీకరించటం జరిగిందని సంబంధిత అధికారుల వద్దకు సమస్యలను తీసుకవెళ్లటం జరుగుతుందని అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి తెలిపారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకంను మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా మహిళా శక్తి మైవాయిస్ సంఘం నుంచి ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సంఘం కోశాధికారి రమేశ్ అంబటి, గ్రామ పెద్దలు ఎల్లు తిరుపతిరెడ్డి, బి.శ్రీనివాస్, ఎన్.అశోక్‌కుమార్, బి.వినోద్‌కుమార్, డి.భీమానాయక్, బి.మంజులయాదవ్, శ్రీశైలం యాదవ్, కీసరి నర్సింగ్‌రావు, యు.సంతోష్, డి.యాదగిరి, కొమురయ్యాయాదవ్, కె.నర్సింగ్ పాల్గొన్నారు.





తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

## భక్తులతో పొట్టెత్తిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జిల్లాలలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం ఆదివారం నాడు భక్తులతో పోటెత్తి ఉంది. ఉదయం నుండియే భక్తుల తాకిడి పెరుగుతూపోయింది. తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయ ఇంచార్జి ఈవో రంగరావు ఆధ్వర్యంలో ఆలయ పూజారి శివప్ప వేదమంత్రాల నడుమ అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శనాలను కల్పించారు. శివ సత్తుల శిగాలు, డప్పు చప్పుళ్ల దరువుల నడుమ అమ్మవారికి భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయం చుట్ట ప్రదక్షిణలు చేసిన తర్వాత అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను పెట్టి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అమ్మ ఆశీర్వచనం పొందారు. కొంత మంది భక్తులు తమ కోరికలు తీర్చిన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఒడి బియ్యం సమర్పించి, జంతుబలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వేసవి ఎండ తీవ్రత రూపం దాల్చుతున్న సందర్భంలో ఆలయంకు విచ్చేసే భక్తులకు త్రాగునీటి సమస్య రాకుండా ఆలయ సిబ్బందితో మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు ఈవో తెలిపారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తోచినంత విరాళాలు ఇస్తే భక్తులకు కాటేజ్‌లు నిర్మించబడుతాయని ఇంచార్జి ఈవో రంగ రావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ పూజారి రాజేశ్వర్, గ్రామ పెద్దలు సాయాగౌడు, శంకర్, శేఖర్, చల్ల మల్లేశం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన

**హత్నూర ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** హత్నూర మండలం గోవిందరాజ్ పల్లి గ్రామంలో పారిశుద్ధం పై అవగాహన మరియు ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు గ్రామంలోని మహిళా సంఘాలు ప్రతి ఆదివారం సమావేశమై ఒక్కొక్క వార్డులో తిరుగుతూ ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ ఆదివారం సర్పంచ్ బండమీది రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించి గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం, పారిశుధ్యం పై ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణా గౌడ్, వార్డు సభ్యులు, సీసీ కిష్టయ్య వివో ఏ పోచమ్మ, అధ్యక్షురాలు భూలక్ష్మి ్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సర్పంచ్, మహిళా సంఘం సభ్యులు

### బాధిత కుటుంబీకులకు మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ

**బెజ్జంకి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బెజ్జంకి ఎక్స్ రోడ్ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల శ్రీకాంత్ యాదవ్ మాతృమూర్తి మేకల కనకవ్వ మృతి చెందగా బాధిత కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

### తల్లిదండ్రులు లేని నిరుపేద వధువుకు
### పుస్తెమట్టెలు బహుకరించిన : కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి వివాహ నిమిత్తం ఆదివారం 38వ వార్డు కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం దంపతుల చేతుల మీదుగా పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేసినప్పుడే జీవితంలో నిజమైన తృప్తి లభిస్తుందన్నారు. భవిష్యత్‌లో పేదలను ఆదుకోవడానికి తన వంతుగా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. తల్లిదండ్రులు లేని నిరుపేద నూతన వధువుకు పుస్తెమట్టెలు బహుకరించిన కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం దంపతులకు కుటుంబీకులు, చెప్యాల కిట్టు, శివ, బాబు, ధర్మం శివ కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులను అదుకుంటాం

-రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి

**పుల్‌కల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్‌కల్ గ్రామానికి చెందిన అవుసలి లక్ష్మణ్, పాండురంగంలకు చెందిన పూరిండ్లు ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదంలో అహుతయ్యాయి. అగ్నికి ఇంట్లోని సరుకులు కాలిబూడిదవగా కట్టు కట్టబట్టలతో కుటుంబ సభ్యులు బయటపడ్డారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేత, రాష్ట్ర ట్రేడ్ కార్పోరేసన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కుటుంబాల సభ్యులకు బిక్షపతి 5వేల చొప్పున ఇరువురు సోదరులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం, నెలకు సరిపడు నిత్యావసర సరుకులను అందచేశారు. పుల్‌కల్ సర్పంచ్ చిరంజి లావణ్య కృష్ణారెడ్డి నెలకు సరిపోను నిత్యావసరర సురుకులు, వంట సామాగ్రి పంపిణి చేశారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు పరిహారం అదించి పక్కా ఇండ్లు మంజూరు చేయాలని మఠం బిక్షపతి డిమాండ్ చేశారు. మఠం బిక్షపతి వెంట సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు అవుసలి శ్రీనివాసచారి, మాజీ సర్పంచ్ దప్పూరి శ్రవణ్‌కుమార్, నాయకులు లస్కరి ఆంజనేయులు ముదిరాజ్, కప్పాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



అగ్ని ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న మాజీ చైర్మన్ బిక్షపతి

## గుమ్మడిదలలో అంబేద్కర్ జయంతి వేడుకలు - రక్తదాన శిబిరానికి ఏర్పాట్లు

**గుమ్మడిదల ,ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14న గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతోత్సవాలు మరియు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు తుడుం రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఈ ఉత్సవాలకు అతిథులుగా హాజరవ్వాలని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను నాయకులకు అందజేసినట్లు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత సేవా కార్యక్రమాలలో ముందుండాలని, పెద్ద సంఖ్యలో రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంఘం సభ్యులు దప్పు శ్రీనివాస్, తుడుం రాజు, తునికి సుధాకర్, ఎంటికే బాలేష్, దామెర నరేష్, కొత్తపల్లి రమేష్, తుంకి రాజు, ఎంటిక లింగం తదితరులు పాల్గొన్నారు.



పత్రికను అందిస్తున్న దృశ్యం

## అంగడికిష్టాపూర్‌లో ఉచిత కంటివైద్య శిబిరం

**మర్కుక్, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో సర్పంచ్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. శిబిరంలో గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోలి నరేందర్, చింతల రామచంద్రం, వార్డు సభ్యులు మహేష్, నాగరాజు, శ్రీనివాస్, నాయకులు దుద్దెడ నర్సింలు, బాల్‌రెడ్డి, మల్లేశం, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంటి అద్దాలను అందజేస్తున్న దృశ్యం

# సంగారెడ్డి బైపాస్ రోడ్‌లో 5చోట్ల జంక్షన్‌లు ఏర్పాటు

**జంక్షన్ లు ఆకర్షణీయంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చి దిద్దండి**

**మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 12, ప్రభాత వార్త :** సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ విస్తరణ పనులు వేగవంతం అవుతున్నాయి. రూ. 13 కోట్లతో చేపడుతున్న ఈ బై పాస్ రోడ్ లో ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు చేయాలని హెచ్ఎండిఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో ఐబి గెస్ట్ హౌస్ మొదలుకుని బసవేశ్వర చౌక్ వరకు ఐదుచోట్ల జంక్షన్‌లు ఏర్పాటు కానున్నాయి. హెచ్ఎండిఏ అధికారులతో కలిసి జంక్షన్ లు ఏర్పాటయ్యే ఐబి చౌరస్తా ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ చౌరస్తాను ఆదివారం పరిశీలించారు. జంక్షన్‌లలో సుందరీకరణ పనులు చేయాలని, జంక్షన్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా జంక్షన్ ల డిజైన్ లు ఉండాలని కన్సల్టెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని, సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి కావాలని అధికారులకు జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ , హెచ్ఎండిఏ ఇంజనీర్ వెంకట్ పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

# వైభవంగా అఖండ హరినామ కీర్తన

**-శ్రీసీమ ఆంజనేయ తృతీయ వార్షికోత్సవం**

**సిర్గాపూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండలంలోని పంచముఖి గ్రామ శివారులోని శ్రీసీమ హనుమాన్ దేవాలయం తృతీయ వార్షి కోత్సవ ఉత్సవాలను పురస్కరించుకుని అఖండ హరనామ సప్త కార్యక్రమంలో భాగం గా మూడవ కీర్తన సేవ కార్యక్రమం .మహా రాష్ట్రలోని దేవాచి అళంది నుంచి నిరంజన్ మహారాజ్ చేరుకుని ఉత్సవాలు ఉత్సహంగా జరిగేలా చూశారు. ఆలయ ఆవరణలో హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మహారాజ్ భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. రామ నామస్మరణతోనే మనసు ఉల్లాసంగా ఉంటుం దన్నారు. ఉత్సవాలకు గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని సన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు.



### ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**వర్గల్, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ హనుమాన్ స్వామి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ గ్రామంలోని పురాతన హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణం, స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గత నాలుగు రోజులుగా విగ్రహ ప్రతిష్ట మహోతవాలు కన్నుల పండుగగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, స్వామివారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పురోహితులు రవీంద్రశర్మ, గురుస్వామి అంజాగౌడ్, దాతలు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాపై ఆరోపణలు చేయడం సరికాదు

**చట్టసభల్లో మాట్లాడిన విషయంపై బయట చర్చలు తగదు**

**మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు**

**నర్సాపూర్, ఎప్రిల్ 12, ప్రభాతవార్త :** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై కొందరు స్వయం ప్రకటిత మేధావులు ఆరోపణలు చేయడం సరికాదని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ 2011 సంవత్సరంలో అప్పట్లో ఉన్న సుప్రీంకోర్టు జడ్జి ఇచ్చిన జడ్జిమెంట్ వల్ల నక్సలిజం పెరగడానికి ఎంతో దోహద పడిందని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడడంపై అప్రకటిత మేధావులు అమీత్ షాపై కేసు నమోదు చేయాలని మాట్లాడడం సరికాదన్నారు. అంతేకాక అమీత్ షాపై కోర్టు ధిక్కరణ కేసులు కూడా నమోదు చేయాలని అనడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కేంద్రమంత్రి అమీత్ షా హోం మంత్రి హోదాలో నక్సలిజాన్ని రూపుమాపేందుకు పార్లమెంట్లో ప్రస్తావించాడు తప్ప మరే మి కాదన్నారు. అంతేగాక చట్టసభల్లో రాజ్యసభల్లో పార్లమెంట్లో సభ్యులు మాట్లాడిన విషయాలపై బయట చర్యలు తీసుకోవద్దని భారత రాజ్యాంగంలో రాసి ఉందని చెప్పారు. అలాంటిది అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడిన విషయంపై బయట కొందరు మేధావులు మాట్లాడడం సరికాదన్నారు. ఈ మేధావులు చేసిన అమీత్ షా పై చేసిన వాక్యాలు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అయితే బిజెపి నాయకులు కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ కౌన్సిలర్లు శ్రీకాంత్ నిరంజన్ దాస్, సీనియర్ బిజెపి నాయకులు పెద్ద రమేష్ గౌడ్, నాయకులు ఆంజనేయులు గౌడ్ నారాయణరెడ్డి చంద్రయ్య, రాజు,రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఐదో రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల సమ్మె

**పటాన్ చెరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** విద్యుత్ ఆర్టిజన్, మీటర్ రీడర్లను, పీస్ రేట్ కార్మికులను, ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు 9 సంఘాలతో ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా నిరోధక సమ్మె ఆదివారం నాటికి ఐదోవ రోజుకు చేరుకుంది. పటాన్ చెరు విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ఈ సమ్మెలో నాయకులు మాట్లాడుతూ యాజమాన్యం ప్రభుత్వం స్పందించకపోతే వినూత్నంగా నిరసనలు చేపడుద్దామని, అలాగే రాష్ట్రంలో విద్యుత్ అంతరాయాలు ఏదైనా సంఘటన చోటు చేసుకుంటే పూర్తి బాధ్యత యాజమాన్యం ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు, రాష్ట్ర నాయకులు భూపాల్ రెడ్డి డివిజన్ నాయకులు రఘు పర్వయ్య మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లు అడగడంలో తప్పు లేదని అది కార్మికుల హక్కు అని ప్రభుత్వం కార్మికులతో చెలగాటమాడుతుందని హక్కులు సాధించేవరకు వెనక అడుగు వేయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉమాకాంత్, సాయి గౌడ్, అరుణ్ రెడ్డి, శ్రీనివాస్, గౌస్, రబ్బ, కవిత, కార్మికులు పాల్గొన్నారు.



సమ్మె నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యతోనే వజ్రంలాంటి భవిష్యత్

**కొల్చారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికీ విద్యతోనే వజ్రంలాంటి భవిష్యత్ నిర్మాణం సాధ్యమని సహన సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో దివ్యాంగుల సమావేశం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో సహన సంస్థ జనరల్ సెక్రటరీ మంజుల మాట్లాడుతూ సహన సంస్థ లక్ష్యాలు మరియు గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా బాలల హక్కుల పరిరక్షణపై సంస్థ ప్రత్యేకంగా పనిచేస్తుందని తెలిపారు. సున్నా నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని, పిల్లలు వెట్టిచాకిరికి గురికాకూడదని, బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామాల్లో అంతరించి పోతున్న సాంప్రదాయ కళలకు జీవం పోయడం కూడా సంస్థ ప్రధాన సంకల్పమని తెలిపారు. తబల తాళం కొట్టడం, కోలాటం, జడకొప్పు, వీణ వాయించడం వంటి కళలను గ్రామాల్లో ఉన్న పెద్దలు పిల్లలకు నేర్పించాలని కోరారు. గ్రామాల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సమాచారం అందించడం కూడా సంస్థ ముఖ్య లక్ష్యమని చెప్పారు. సంస్థ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో విద్యకు సంబంధించిన అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉండాలంటే గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు, అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, యువత కలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అప్పుడు మాత్రమే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి పాశం రమేష్, గంగవ్వ, వాశ్రం నాయక్, భిక్షా నాయక్, లక్ష్మి ్మ, సుబేదా, మల్లేష్, బాచుపల్లి, పండుగల భూమయ్య, స్వరూప, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ చైర్మన్ సత్యనారాయణ దృశ్యం

## నూతన వధువరులను ఆశీర్వదించిన యువ నేత సాగర్ శెట్కార్

**మనూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్ గ్రామానికి చెందిన కీర్తి శేషులు సిరూర్ రాంగొండ కుమారుడి వివాహం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివాహ కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నేత సాగర్ శెట్కార్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సాగర్ శెట్కార్ వెంట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్, తిమపూర్ సర్పంచ్ గరక్ పటేల్, నందు, సతీష్, మోహన్‌రెడ్డి, అంజయ్య,విటల్, మారుతి, దూల్గొండ, శంకర్,, వెంకట్, సురేష్ తదితరులు ఉన్నారు.



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న సాగర్ శెట్కార్ దృశ్యం



ఎమ్మెల్యే సంజీవరెడ్డిని సన్మానిస్తున్న లబ్దిదారులు.

### ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఎప్రిల్ 12, ప్రభాతవార్త :** నారాయణఖేడ్ మండల పరిధిలోని చప్టా(కె) గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన చిన్నమ్మ (భర్త శంకరయ్య స్వామి) నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, యువనేత సాగర్ శెట్కార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, యువనేత నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లబ్ధిదారురాలు చిన్నమ్మ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగయ్యస్వామి, కాలనీ 9వార్డ్ మెంబర్ నందు, 3 వార్డ్ మెంబర్ పందరి రెడ్డి, చప్టా(కె)గ్రామస్తులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగూర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

**రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ,ఎమ్మెల్యే సునీత రెడ్డి బహిరంగ లేఖ**

**నర్సాపూర్ ఎప్రిల్ 12, ప్రభాతవార్త :** సింగూరు జలాల విడుదలపై అధికారుల సమన్వయ లోపంతో నెలకొన్న సందిగ్ధతను తొలగించి, పంట చివరి దశలో ఎండిపోతున్న వరి పంటలను సింగూర్ నీటిని వెంటనే విడుదల చేసి ఘనాపూర్ ఆనకట్ట పరిధిలోని రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ మేరకు ఆదివారం ఆమె రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ నీటి విడుదలపై అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. నీటి విడుదల చేయకపోవడంతో ఘనపూర్ ఆనకట్ట పరిధిలో సుమారు 60 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం పెట్టుబడులు పెట్టిన రైతులను అప్పుల పాలు చేయొద్దని. అప్పులు తెచ్చి పంటల పై పెట్టుబడులు పెట్టిన రైతులను ఆదుకోవాలని, పంటల చివరి తడి కోసం వెంటనే నీటి విడుదల కోసం లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రాసిన లేఖలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి (ఫైల్‌ఫొటో)

### మంగళపర్తి గ్రామంలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**వెల్దుర్తి , ఎప్రిల్ 12, ప్రభాతవార్త :** మండలంలోని మంగళపర్తి గ్రామంలో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం నాడు విడుదల కావడంతో గ్రామానికి చెందిన చాకలి సాయిలు. నాగమణి దంపతుల కుమారుడు చాకలి సాయిరాం17 హైదరాబాద్ లో మొదటి సంవత్సరం సిఇసి గ్రూప్ కాగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో పోవడంతో మనస్థాపానికి గురైన విద్యార్థి సాయిరాం తన సొంత ఇంట్లో ఎవరూ లేని సమయంలో కదులానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు సోదరి మహేశ్వరి వివాహ ఏర్పాట్ల కోసం హైదరాబాద్ కు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కుమార్తె వివాహం ఉండగా. ఏకైక కుమారుడైన ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబంలో గ్రామంలో విషాదఛాయలు అమ్ములు ఉన్నాయి. సమాచారం అందుకున్న సంధ్యా రామకృష్ణారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

### వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాల టాపర్లుగా బి ఇందు. ఏ స్పందన

**వెల్దుర్తి , ఎఫ్రిల్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని రాయరావ్ సరస్వతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నాడు విడుదలైన పరీక్ష ఫలితాల్లో కళాశాల టాపర్లుగా బి హిందూ సిఇసి. ఏ స్పందన బైపిసి ఇంటర్మీడియట్ సెకండియర్. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్లో జి అనుష బైపిసి బి తేజస్విని బైపిసి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో మొత్తం కళాశాలలో 115 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. అలాగే సెకండ్ ఇయర్ లో 50 మంది విద్యార్థులు అందులో విద్యార్థినిలు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొదటి సంవత్సరం చదువుతున్న 38 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగ 38 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు .మొదటి ర్యాంకర్ గా మహాలక్ష్మి ్మ. సెకండ్ ర్యాంకర్ గా స్పందన. సుప్రియ లు బాలికల పాఠశాలలో టాపర్లుగా నిలిచారు.

### ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**అల్లాదుర్గం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఇంటర్మీయట్ ఫలితాల్లో మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరంలో 85 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 74 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైన 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 107 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 66 మంది విద్యార్థులు కావడంతో 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తుకారం తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో 27 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు, ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో 27 మంది విద్యార్థులకు గాను 25 మంది విద్యార్థులు, సీఈసీలో 20 మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం బైపిసిలో 23 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులు, బైపిసిలో 20 మందికి 18 మంది, సీఈసీలో 35 మందికి 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు

**కొండాపూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** కొండాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబర్చారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని డి. నాగేశ్వరి 500 మార్కులకు గాను 474 మార్కులు సాధించి మెరుగైన ఫలితాన్ని సాధించింది. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కె. పూజ ఎం పీ హెచ్ డబ్ల్యూ గ్రూప్ లో 1000 మార్కులకు గాను 965 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. విద్యార్థినుల ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ పి. కవిత, మండల విద్యాధికారి దశరథ్, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

### అనాథల బాలికలకు దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాలిటెక్నిక్‌లో అడ్మిషన్లు

**సిర్గాపూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంను పురస్కరించుకుని 10వ తరగతి పూర్తి చేసిన అనాధ, పాక్షిక అనాధ, నిరుపేద, తల్లిండ్రుల నిర్లక్షానికి గురైన, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు విద్యను అందుకునేందుకు ధరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ అదికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రాలు (అనాధ బాలికలు అయితేనే), కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధ బాలికలకు అవసరం లేదు), స్టడీ సర్టిఫికెట్, బోనఫయిడ్ సర్టిఫికెట్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేసి ధరఖాస్తులు చేసుకోవాలని అధికారి సూచించారు.